# Telangana Universities to implement NEP 2020 from 2026-27

HYDERABAD: The Telangana Council of Higher Education (TGCHE) on Friday held an important meeting with the Vice-Chancellors of all conventional universities in the State, marking a significant step towards academic reforms and uniformity in higher education.

The meeting was convened by Prof V Balakista Reddy, Chairman, TGCHE, to deliberate on key policy and academic matters impacting universities across Telangana. The meeting was attended by Vice-Chairmen Prof. E. Purushotham and Prof. SK. Mahmood, along with Vice-Chancellors of Osmania University, Kakatiya University, Telangana University, Mahatma Gandhi University, Palamuru University, Satavahana University, and Veeranari Chakali Ilamma Women's University. Prof. Sriram Venkatesh, Secretary, TGCHE, was also present.

At the outset, the February 2026 edition of the TGCHE Newsletter was formally released. In his inaugural address, Prof. Balakista Reddy stressed the need to strengthen academic standards, improve governance, and ensure effective implementation of reforms aligned with the National Education Policy (NEP) 2020.

---

### ఎన్ఐటీలు, ఐసర్లలో రీసెర్చ్ పార్కులు..

# ఇంక్యుబేషన్ సెంటర్లు

- జాతీయ ప్రాధాన్యాలకు అనుగుణంగా సిలబస్ మార్చాలి
- నిట్సెర్ కౌన్సిల్ సమావేశంలో కీలక నిర్ణయాలు



ఈనాడు, హైదరాబాద్: దేశంలోని అన్ని ఎన్ఐటీలు, ఐసర్లలో ఇంక్యుబేషన్ కేంద్రాలతోపాటు రీసెర్చ్ పార్కులు నెలకొల్పనున్నారు. కనీసం 10 ఎన్ఐటీల్లో ఈ పార్కుల ఏర్పాటు పనులను వెంటనే ప్రారంభించాలని కేంద్ర. ప్రభుత్వం ఆదేశించింది. దిల్లీలో ఇటీవల జరిగిన నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ టెక్నాలజీ, సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (నిట్సెర్) కౌన్సిల్ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. దేశవ్యాప్తంగా 31 ఎన్ఐటీలు, ఏడు ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ సైన్స్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ (ఐసర్స్)లు పనిచేస్తున్నాయి. ఎన్ఐటీల్లో ప్రధానంగా బీటెక్, ఎంటెక్ కోర్సులు, ఐసర్స్‌లో బ్యాచిలర్ ఆఫ్ సైన్స్ (బీఎస్), మాస్టర్ ఆఫ్ సైన్స్ (ఎంఎస్) కోర్సులు ఆఫర్ చేస్తున్న విషయం తెలిసిందే.

**ఇవీ నిర్ణయాలు..**

- ఇప్పటివరకు ఐఐటీ హైదరాబాద్, మద్రాస్ తదితర చోట్ల రీసెర్చ్ పార్కులున్నాయి. అదే తరహాలో ఎన్ఐటీలు, ఐసర్లలో నెలకొల్పాలి. వీటిలో పరిశోధనలకు అవసరమైన అన్ని సౌకర్యాలుంటాయి. స్టార్టప్ ఆలోచనలు, వాటికి సహకరించేందుకు ఇంక్యుబేషన్ కేంద్రాలు పనిచేస్తాయి. ఇంక్యుబేషన్ సెంటర్లు లేని 13 ఎన్ఐటీల్లో వాటిని నెలకొల్పాలి.
- ఎన్ఐటీలు, ఐసర్లు కూడా న్యాక్ గుర్తింపు పరిధిలోకి రావాలి. గ్రీన్ హైడ్రోజన్, ఏఐ, డేటా ఎనలిటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటమ్ టెక్నాలజీస్, సెమీకండక్టర్లు తదితర వాటిపై కోర్సులు ప్రవేశపెట్టాలి.

**ఐసర్లలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌ల ఏర్పాటు**

ఏపీలోని తిరుపతితోపాటు పుణె, తిరువనంతపురం, భోపాల్, కోల్‌కతా, మొహాలీ, బ్రహ్మపుర్‌లో ఐసర్లు ఉన్నాయి. ప్రతి ఐసర్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (సీఓఈ)ను ఏర్పాటు చేయాలి. తిరుపతి ఐసర్‌లో అగ్రి అండ్ ఫుడ్ టెక్నాలజీస్‌పై ప్రత్యేక పరిశోధన సాగించాలి.

- ఐసర్లలో ఎప్పుడైనా నేర్చుకోవడానికి, బయటకు వెళ్లిపోయేందుకు వెసులుబాటు కల్పించాలి. ఒక సెమిస్టర్‌పాటు పరిశోధన, ఆవిష్కరణల కోసం విద్యార్థులు ఇంటర్న్‌షిప్‌కు వెళ్లేందుకు ఐసర్లు అనుమతించాలి. వారికి అకడమిక్ క్రెడిట్లు కూడా ఇవ్వాలి.
- అంతర్జాతీయ ఒలింపియాడ్లలో పాల్గొన్న విద్యార్థులకు ప్రవేశ పరీక్షతో సంబంధం లేకుండా కొన్ని సీట్లను నేరుగా కేటాయించాలి.
- ఐఐటీ మద్రాస్, ఇండోర్ మాదిరిగా ఐసర్లలో కూడా క్రీడా కోటా కల్పించేలా చర్యలు చేపట్టాలి.